# రాధాకృష్ణ

వి. పద్మావతి

ఆ వేళ భాస్కరుడు తన మీద ప్రతాపాన్ని చూపుతున్నాడు. అంతకన్నా తీవ్రరూపంలో వుంది రాధ హృదయం. అందు క్కారణం ఆమె తల్లిదండ్రులే! అదీ ఆమె వివాహ ప్రస్తావన!

''పెళ్ళి చేసుకోకుండా ఏమి చేద్దామని!'' అని తల్లి ప్రశ్నిస్తే...

''కొంతకాలం ఉద్యోగం చేద్దామని!!'' రాధ సమాధానం.

''ఎవరిని పోషించాలి?!''

''నేను ఎవరిని పోషించఖ్కర్లేదు. కాని, నేను పెళ్ళయితే ఆ వచ్చేవాడు నన్ను సరిగ్గా చూస్తాడని గ్యారంటీ ఏమిటి? అందుకని నన్ను నేను పోషించుకోవడానికే ఈ ఉద్యోగం!''

''బాగుంది. అమ్మాయిలందరూ ఇలాగే ఊహిస్తారంటావా!''

''అమ్మాయిలందరి విషయం నాకెందుకు? నా విషయం నేను చెప్పాను అంతే!''

''ఇప్పటికి మూడుచోట్ల ఉద్యోగం చేసావు? శ్రమ తప్ప ఏం మిగిలింది చెప్పు? మాకా వయసు పెరిగిపోతోంది. ఉన్న ఒక్క పిల్లకు పెళ్ళిచేయకుండా, ఆ పిల్లచేత ఉద్యోగం చేయించి సంపాదన తింటున్నారు అని అనుకోరు టే! నా మాట విని పెళ్ళికి ఒప్పుకో రాధా!''

''ఒప్పుకుంటాను. కాని కట్నం కోరని వాడు వస్తే తప్పకుండా ఒప్పుకుంటాను సరేనా!''

''ఇలాగే రోజులు గడిపేస్తున్నావు. వయసు పెరిగితే ఏం బాగుంటుంది. ఏ వయసుకా ముచ్చట జరగాలి. కమల చూడు చక్కగా పిల్లపాపతో హాయిగా...''

''అమ్మా! ఇంకా విషయాలన్ని ఆపి నాకు అన్నం పెడతావా లేక నన్ను ఆఫీసుకు వెళ్ళిపొమ్మంటావా!'' బెదిరింపుగా అంది.

''తిండి కూడా మానావంటే ఆ ముఖంలో నీరసం నేను చూళ్ళేను. రా! భోజనం వడ్డిస్తాను! రాధ మొండితనానికి మనసులో మధనపడుతూనే భోజనం వడ్డించసాగింది రాధ తల్లి.

ఉదయం ఎనిమిది అయ్యిందంటే హైదరాబాద్ వీధులు, బస్సులు అన్నీ రద్దీగా కనిపిస్తాయి. ఎటుచూసినా మనుష్యులు తమతమ పనులతో బిజీగా కనిపిస్తారు. ఇంక ఆర్.టి.సి. బస్సుల్లో సూదిమొన కూడా ఆవడానికి కూడ స్థలం దొరకదు.

రాధ రోజూ కన్నా ఆ రోజు తొందరగా ఆఫీసుకు బయలుదేరింది. అయినా ఆమెకు బస్సులో సీటు దొరకలేదు. బస్సు నత్తనడకలా పోతూ ఉంది. బయట కమీజ్‌లు పట్టుకుని జనం వేలాడుతున్నారు. లోపల వేడికి జనం చెమటలు కారుస్తున్నారు. ఇంతలో హఠాత్తుగా టైమ్ చూసుకున్న రాధ దాదాపు అయ్యయ్యో! అని అరిచినట్టుగా పైకే అంది.

వెంటనే చుట్టూ వున్న జనం ''ఏవిటి?'' ఏవిటి? ఏమయ్యిందమ్మా!అన్నారు కంగారుగా

క్షణంలో తన తప్పు తెలుసుకున్న రాధ— ''అబ్బే! అబ్బే! ఏం లేదండీ? ఆఫీసుకు టైం దాటిపోయిందని కంగారు పడ్డాను. అంతే!'' అని సమర్థింపుగా చెప్పుకుంది రాధ.

''ఏమ్మా! ఉద్యోగంలో కొత్తగా చేరావా! మాకయితే ఈ బస్సులు, ఆ టైము, ఆఫీసరు తిట్లు అన్ని అలవాటయిపోయాయిలే! కొంత కాలం పోతే నువ్వు మాలాగే అవుతావు'' అని ఒకావిడ అంటే మిగతావాళ్ళంతా నవ్వులు చిందించారు.

రాధ బేలగా చూడ్డం తప్పితే ఏం అనలేకపోయింది.

ఇంతలో ''టికెట్ ప్లీజ్ టికెట్'' అంటూ మనుష్యుల్ని తోసుకుని వస్తున్న కండక్టర్ ఒకావిడ కాలు తొక్కనే తొక్కేసాడు. ఆ తొక్కుడుకు ఆమె వెంటనే కెవ్వుమని అరవడం ఆపై కండక్టర్‌ని తిట్టడం జరిగిపోయింది.

''ఏమయ్యా కండక్టరు? నీ కళ్ళు కనిపించవా! ఎందుకలా తొక్కుకుంటూ రాసుకుంటూ పోతావు?'' అంటూ అక్కడున్న వాళ్ళలో ఒకావిడ గయ్‌న లేచింది.

''ఇదుగో అమ్మల్లారా! అక్కల్లారా! చెల్లెళ్ళారా! ఇది, హైదరాబాదు సిటీ బస్సు అని మరవకండి! నా కళ్ళు నాకు బాగా కనిపిస్తున్నాయి. నేను కావాలని మిమ్మల్ని తొక్కడం లేదు. కాని తొక్కకుండా, మనుష్యులకు తగలకుండా కండక్టర్ టిక్కట్లు ఇవ్వలేదు. అది వాడి ఉద్యోగ ధర్మం. కాబట్టి టికెట్ ఈజీ'' అంటూ పంజాయిషీ ఇస్తూ ముందుకు సాగిపోయాడు కండక్టర్

''ఇదిగో కండక్టరూ! స్టేజి దాటిపోయింది. బస్సాపవయ్యా బాబూ!! లేకపోతే మేం వెనక్కి నడిచి వెళ్ళాలి'' అంటూ అరుస్తున్న వాళ్ళ అరుపుల మధ్య కొంత దూరం పోయాక గాని బస్సు ఆగలేదు.

బస్సు ఆగిన వెంటనే ఒకరి నొకరు ఒరుసుకుంటూ బలప్రయోగం చేసుకుంటూ ఎలాగయితేనేం కొందరు దిగారు. దిగిన హారిలో రాధ కూడా ఉంది.

పరుగులాంటి నడకతో వెళుతోంది రాధ.

ఆమె శరీరం చెమటతో తడిసిపోయింది.

సీటును సమీపించి 'హమ్మయ్య' అని నిట్టూర్చేలోపునే ఆఫీసరు దగ్గర నుండి అటెండరు ఎదురుగా వచ్చి— అమ్మా! అయ్యగారు పిలుస్తున్నారు అన్నాడు. ''ఇప్పటికి మూడుసార్లు మీ కొరకు వచ్చినా?'' అన్నాడు మళ్ళీ.

గతుక్కుమంది రాధ హృదయం.

సహ ఉద్యోగులందరూ ఒక్కసారి తలెత్తి రాధవైపు వింతగా చూసారు.

బాస్ తిట్టే తిట్లను మనసులోనే ఊహించుకునే భయపడసాగింది రాధ.

బాస్ గదిలోకి అడుగుపెడుతూనే ''గుడ్ మార్నింగ్ సార్'' అంది ఎంతో వినయంగా రాధ.

''ఊ! వాటీజ్ ది టైమ్ నౌ!!'' బాస్ వాయిస్ తీవ్రంగా పలికింది.

ఆ తీవ్రతకు అదిరిపోయిన రాధ— ''సారీ సర్! నేను... నేను రోజుకన్నా ముందుగా రావాలని రెండుగంటలు ముందు బయలుదేరాను కాని— కాని!!!''

''కాని, రాలేకపోయారు పాపం! అవునా!'' అతడి స్వరంలో వ్యంగ్యం తొంగిచూస్తోంది.

ఆ వ్యంగ్యానికి రాధ మనసు మండిపోతూ ఉంది. అయినా— "అది కాదండి" అని ఏదో చెప్పబోయేంతలో.

"ఏది కాదు?" ఎదురు ప్రశ్నించాడు బాస్.

"మీరు నమ్మడం లేదు. నేను నిజంగా



రెండుగంటలు ముందుగా బయలుదేరాను."

"ఓ...కె! మీరు రెండుగంటలు ముందుగా బయలుదేరి ఎప్పటిలా ఎందుకు ఆలస్యంగా వచ్చారు మరి."

"అదే చెప్పబోతున్నాను. కాస్త పూర్తిగా వింటారా!!"

"ఎందుకు వినాలండి? ఎందుకు వినాలి! అసలు ఈ రోజు మీటింగు వుందన్న విషయం మీకు గుర్తుందా! దానికి సంబంధించిన ఫైలు, ఆ మెటీరియల్ అంతా మీ దగ్గరే వుందన్న సంగతి గుర్తుందా!"

"గుర్తుంది సార్!"

"గుర్తుండి మీరు చేసిందేమిటి? ఆలస్యంగా రావడమా!"

"ఆ ఫైలున్న బీరువా కీస్ మా ఫ్రెండ్ కమలకు ఇచ్చి ముందుగా మీకివ్వమని పంపాను సార్!!"

"మీ ఫ్రెండ్ ఎవరో తెలియదు మాకు! మాకెవరూ కీస్ తెచ్చి ఇవ్వనూ లేదు."

"అయ్యో!! ఇవ్వలేదా!!" మిక్కిలి ఆశ్చర్యంగా అడిగింది రాధ.

"అంటే!! ఆఫీసు పనియందు మీరెంత నిర్లక్ష్యంగా వుంటారో ఇప్పుడర్థమయ్యింది."

"నో! నో!! నో సార్! నేను అల్లాంటి దాన్ని కాదు సార్! నన్ను నమ్మండి. నిజంగా నేను ఆఫీసు కీస్ను మీకివ్వమని కమల నా స్నేహితురాలి ద్వారా పంపాను సార్. నన్ను నమ్మండి." అంటూన్న రాధ గొంతు క్రమంగా బొంగురుపోసాగింది. ఆమె కళ్లు నీళ్ళు నింపుకోసాగాయి.

"స్టాపిట్! మిస్ రాధా! ప్లీజ్ స్టాపిట్! నీ ద్దేశ్యం నేను చూడలేను. ప్లీజ్ గో టు సీట్" అంటున్న ఆఫీసరు గొంతులో అధికారం తొంగి చూసింది.

మరుక్షణం దుఃఖిత హృదయంతో కదిలిపోయింది రాధ.

ఆమె నయనాలు అప్రయత్నంగానే వర్షించడం ప్రారంభించాయి.

ఏడుపు అనేది ఆడవారికి వజ్రాయుధం లాంటిది అని బాస్ మనసులో అనుకోకుండా వుండలేకపోయాడు.

తనెంతో సిన్సియర్‌గా పూర్తిచేసే ప్రతి పనికి ఈ విధంగా గుర్తింపు లేకుండా వ్యతిరేకంగా జరిగి మనసును బాధిస్తుంది ఎందుకని?! ఇది తన దురదృష్టమా! తనే స్వయంగా కమలకు కీస్ ఇచ్చింది? మరి కమల ఏమయినట్టు? తను చెప్పేదంతా బాస్ అసలు నమ్మడం లేదు. కట్టుకథగా ఫీలవుతూ వ్యంగ్యంగా నవ్వాడు

తున్నాడు. ఇప్పటికే మూడుచోట్ల ఉద్యోగం వెలగబెట్టింది తను! ప్రతి చోట పౌరుషానికి పోయి రిజైన్ చేసేందే తప్ప ఎక్కడా నిలకడగా ఉండలేకపోయింది. ఇప్పుడు ఇక్కడ ఉద్యోగ పరిస్థితి కూడా అదే స్థాయికి చేరుకోబోతోంది. ఏమిటి గత్యంతరం? అని బాధగా వాపోతున్న రాధ హృదయం క్రమంగా పరధ్యాన్నంలోకి పడిపోయింది.

"ఏమోయ్!! మన మేడమ్ ఈ రోజు అదోలా—"

అంటే అదోలావున్నారేమిటి? సంగతి ఏమిటయ్ వుంటుందంటావ్? అని ఒక కొలీగ్ గొంతు మరొక కొలీగ్‌తో గుసగుసమంది.

"ఏముంది? షరామామూలే! ఉద్యోగమా లేక మజాకా! ఇష్టంవచ్చినట్టు వచ్చిపోవడానికి?" అని కొలీగ్ గారి తేలిక సమాధానం.

"అయితే బాస్ చివాట్లు బాగా పెట్టి వుంటాడు?"

"ఇంకా సందేహమా! చివాట్లు స్థాయి ఎటువంటిదో ఆవిడ ముఖం చూస్తే తెలియడం లేదూ!"

"అవును బాగా ఏడ్చిందేమో! ముఖం ఎర్రగా అయిపోయింది."

"అసలే ఎరుపు అందులో ఏడుపు. ఆ బాస్ ఆఫీసు పనికి అతుక్కుపోయే రకం అని ఆవిడ తెలుసుకోవద్దూ! ఆఫీసనుకుందా లేక వంటింట్లో గిన్నెలతో ఆడుకోవడం అనుకుందా! ఏమైనా అంటే ఆ ఏడుపు అనేదాన్ని ఆశ్రయించుకుంటారు. అబ్బే! అబ్బబ్బే!! మనలా వీళ్ళెక్కడ చేయగలరు ఉద్యోగాలు?"

"మరి మనతో సమానమంటూ పోటీపడతారెందుకు?"

"అసూయ. అసూయ ముందు పుట్టి ఆడది తరువాత పుట్టిందట. అందుకని ఆ పోటీ!"

కొలీగ్స్ సంభాషణ అలా కొనసాగుతూనే వుంది.


ఇంతలో రాధ టేబిలుపై ఉన్న ఫోను మ్రోగింది.

ఆ మోతకు వెంటనే పరధ్యానం నుండి తేరుకున్న రాధ రిసీవర్ని చేతిలోకి తీసుకుని "హల్లో!" అంది.

అవతలి నుండి, సమాధానం రాక మళ్ళీ "హల్లో" అంది.

ఈసారి మళ్ళీ "ఎవరండీ! ఎవరు మీరు! ఏం కావాలి?" అంది.

ఆ వెంటనే— "అబ్బే! ఏం వద్దండి?" అంది సమాధానంగా అవతలి కంఠం.



"ఏం వద్దా!! అసలు మీరు ఎవరు? ఎందుకు ఫోన్ చేసినట్టు?" అంది సీరియస్‌గా రాధ స్వరం.

"నేను— నేను మీ మొగుడు గార్ని" అంది అవతలి కంఠం తమాషాగా నవ్వుతూ.

అంతే షాకిచ్చినట్టు రిసీవర్ని హుక్కుపైకి వదిలేసింది రాధ.

క్షణంలో ఆమె వదనం ఎర్రగా అయిపోయింది.

ఎంత దుడుకుతనం!! అని తనలో అనుకోకుండా ఉండలేకపోయింది. పైగా ఆ ధైర్యానికి విస్తుపోయింది.

పెళ్ళికాని అమ్మాయి అంటే ఈ సంఘంలో ప్రతి ఒక్కరికి లోకువే. అవసరం లభిస్తే వాలు ఆటపట్టించుదామని చూస్తారు. అసలు బావ పెళ్ళి చేసుకుని వుంటే తనకిన్ని పాట్లు వుండేవి కావు. కాని అతడి ఆశలు అత్యాశలు. వాటిని తీర్చడానికి తమకు ఆస్తి ఎక్కడిది? ఉన్నంతలో జీవితాలు గడుస్తున్నాయి. ఇంక కట్న కానుకలు ఇచ్చే స్థితిలో ఎక్కడుంది కుటుంబ పరిస్థితి?

"హమ్మయ్య! ఎలాగయితేనేం నీ కీస్ మీ బాస్‌కు ఇవ్వగలిగాను" అంది అప్పుడే అక్కడికి వచ్చిన కమల.

ఆమె మాటలకు ఆలోచన్లు ఆపి చటుక్కున తలెత్తి కమలను విస్ఫారిత నేత్రాలతో చూసిన రాధ "ఏమిటి? ఇప్పుడు... ఇప్పుడు తెచ్చివ్వావా కీస్! అసలు నీకు నేను చెప్పిందేమిటి? నువ్వు చేసిందేమిటి?" కోపంగా అంది.

"నా బస్సు మధ్యలో ఆగిపోయింది. వేరే బస్సులో వచ్చేసమయానికి ఇదుగో ఇంత వేళయ్యింది. మీ బాస్ థాంక్సు చెప్పారు నాకు. నువ్వు మాత్రం కోపంగా అరుస్తున్నావు. మరి నాకు పనివుంది. తరువాత కలిసిమాట్లాడుదాం. సరేనా!" అంటూ మరి రాధ సమాధానం కొరకయినా ఎదురుచూడకుండా వెళ్ళిపోయింది కమల.

## సినిమాల్లో జయలలిత

సినిమా రంగం నుంచి వచ్చి ముఖ్యమంత్రి అయిన జయలలిత సినిమా రంగాన్ని పూర్తిగా వదిలివేయలేదు.

ఆ వైపే చూస్తున్న రాధ మనసు ఉస్సూరుమంది.

అఫీషియల్ మీటింగ్సు ఎంత ముఖ్యమయినవో వాటి గురించి తెలిసిన వారికే తెలుస్తుంది. దాన్ని నిర్లక్ష్యం చేస్తే తప్పు అపార్థాలు [illegible] అంత ప్రాముఖ్యాన్ని సంతరించుకుంటాయన్నది కూడా నిజం. సో... అవతల వాళ్ళు తనను నిందించకముందే తనే తనను శిక్షించుకుంటే న్యాయం! ఎందుకంటే తనది టెంపరరీ ఉద్యోగం కాబట్టి. దీనితో నాలుగు చోట్ల ఉద్యోగం చేసిన అనుభవంఅనే సర్టిఫికెట్టు దొరుకుతుంది. మళ్ళీ తన జీవితంలో ఉద్యోగపు వేట ప్రారంభం కాబోలు! ఈసారి అమ్మానాన్నలు బాగా తిడతారు. పెళ్ళి ఎటూ లేదు. ఇంక ఉద్యోగం గతికూడా ఇంతేనా అని!!"

ఇంక ఆ రోజుకు ఆఫీసు ముగిసింది.

ఉదయం ఉన్న ఆతృత, ఆ హుషారు ఇప్పుడు రాధలో లేవు. యాంత్రికంగా ఆమె పాదాలు బస్టాపువైపు నడుస్తున్నాయి. బస్సు ఎక్కి కూర్చుంది. కళ్ళు ఎటో చూస్తున్నాయి. మనసు మళ్ళీ ఆలోచనల వైపు తిరిగింది. ఇంతలో ఆ వైపే బాస్ కారు కదిలివెళ్ళినట్టు ఆమె గమనించనే లేదు.

అన్నట్టు బాస్ మళ్ళీ పిలవనే లేదు. హు! ఎందుకు పిలుస్తారు!! మీటింగు విషయంలో తను చేసిన ఘనకార్యానికి మళ్ళీ పిలవడం కూడానా! ఆ రోజంతా కూర్చున్నా, లేస్తున్నా, తిరుగుతున్నా, తింటున్నా, పడుకున్నా రాధ పరధ్యానంగానే ఉంది. ఆ పరధ్యాన మధ్య తల్లి దండ్రులు తనను కొత్తగా గమనిస్తున్నారనే సంగతి రాధ దృష్టికి రానేలేదు.

ఎప్పటిలా తెల్లవారింది.

ఆ రోజులో ఉన్న ప్రత్యేకత రాధకు తప్ప మిగతా అందరికీ తెలుసు. అయితే రాధకు

అయితే ఆవిడ నటించడం లేదు. త్రాగుడు వల్ల నష్టాలపై ఓ చిత్రాన్ని తీస్తున్నారు. ఇది డాక్యుమెంటరీ చిత్రం కాదు. పూర్తి నిడివి చిత్రం. 'నీన్గనల్లా ఇరుక్కిణం (మీరంతా బావుండాలి) అన్న ఈ చిత్రానికి నిర్మాత జి. వెంకటేశ్వరన్. అయితే తమిళనాడు ప్రభుత్వం తరపున నిర్మాతగా వ్యవహరిస్తారు.

ఈ చిత్రానికి 'విను' దర్శకుడు. ఈ చిత్రంలో ముందుగా హీరోగా ఒప్పుకున్న కార్తిక్ తనది నెగెటివ్ పాత్ర అని తెలియగానే మానేశాడు.

ఈ చిత్రంలో విలన్‌గా ఎన్నుకోబడ్డ పార్తీబన్ తన పాత్రను గురించి తెలుసుకుని తిన్నగా జయలలితను కలుసుకుని దయచేసి తనను వదిలి వేయవలసిందిగా కోరాడు. సంగీత దర్శకుడు ఇళయరాజా ఆయనే మానేశాడో, వీళ్ళే వద్దను కున్నారో తెలియదు. మొత్తం మీద యం.ఎస్. విశ్వనాథన్ సంగీత దర్శకునిగా ఎంపికయ్యారు. జయలలితకు ఎదురు చెప్పకుండా ఈ చిత్రంలో పాల్గొంటున్న ఏకైక నటి భానుప్రియ. ఈ చిత్రంలో భానుప్రియ హీరోయిన్‌గా వుండాలని జయలలిత గట్టిగా చెప్పారట. భానుప్రియకు జోడీగా నిళల్‌గళ్ రవి నటిస్తున్నాడు. త్వరలో ప్రారంభమవుతుందీ చిత్రం.

---

మాత్రం తను మళ్ళీ రిజైన్ జేయబోతున్న విషయం, మళ్ళీ కొత్తగా ఉద్యోగ వేట ప్రారంభించబోతున్న విషయం తల్లిదండ్రులకు ఎలా చెప్పాలన్నదే సమస్య! చెబితే వస్తేతంటా! చెప్పకపోతే కలిగే బాధను ఎలా ఎదుర్కోవాలో బొత్తిగా రాధకు తెలియడం లేదు.

"ఏమిటిలా కూర్చున్నావు? ఈ రోజు ఆఫీసుకు పోవడం లేదా?" అప్పుడే అక్కడికి వచ్చిన కమల ప్రశ్నించింది.

ఇద్దరి ఇళ్ళు పక్కపక్కనే వుండడం వల్ల వారి మధ్య సాన్నిహిత్యం బాగా పెరిగిపోయింది. అందుకే అంత చనువుగా వుంటారు.

"ఏమిటా పరధ్యాన! ఏ రాకుమారిడి గురించి ఆలోచన!" నవ్వుతూ అంది కమల.

"అబ్బ నీ జోక్సు ఆపు తల్లీ!" విసుక్కుంది రాధ.

"మరి ఆఫీసుకు పోవా అంటే సమాధానం చెప్పవే!"

"ఇప్పుడు చెబుతున్నానుగా! ఆఫీసుకు వెళుతున్నాను సరేనా!"

"ఏమిటా విసుగు? ఎందుకా విసుగు? నీ మనసును ఎవరన్నా దోచుకున్నారా ఏమిటి?" మళ్ళీ కవ్వింపుగా వుంది కమల ధోరణి.

"ప్లీజ్ కమలా!!"

"సరే ఏమీ అనను. అయితే ఒక మాటకు సమాధానం కావాలి"

"ఏమిటది?"

"కోరి నిన్ను ఎవరైనా వివాహమాడతానంటే నువ్వేమంటావు?"

"ఏ యుగంలో వుండి ఇవన్నీ ఊహిస్తున్నావు? నా పిచ్చి కమలా! నా పై మమకారం కొద్దీ నువ్విలా అంటున్నావు. ఈ రోజుల్లో కోరి రావడమా! నెవ్వర్! కోరావన్న బావే గొంతెమ్మ కోరికలు నీకు తెలియనివా! కుటుంబ విషయా లన్నీ తెలిసినవాడు బావ. అటువంటి బావే ఆశపరుడని తెలిసిపోయింది. ఇంక కోరివచ్చే వారు ఏదో ఆశ మనసులో వుంచుకునే వస్తారు. అది గుర్తుంచుకో!!"

"ఒకవేళ ఆశ లేకుండా వస్తే!"

"రారు"

"వస్తే?"

"అప్పుడు, ఆలోచిద్దాంలే!"

"కాదు ఇప్పుడే చెప్పు."

"నేను ఉద్యోగం చెయ్యను. పైగా నాతో బాటు నా తల్లిదండ్రుల్ని కూడా పోషించాలి అని తెలిస్తే దెబ్బకు పారిపోతాడు తెలుసా! మరి పెళ్ళిచేసుకుంటానని జన్మలో అనడు."

"అంతేనంటావా?"

"ఇది కలియుగం కమలా! ఈ యుగంలో కాసుకున్న విలువ ప్రాణానికైనా లేదని తెలుసుకో! ఇంతకీ నువ్వు ఆఫీసుకు వస్తున్నావా! లేదా!"

"ఆ! ఆ! వస్తున్నాను."

"మరయితే ఈ రకం మాటలు మాని కదిలితే మంచిది."

"దేవిగారి ఆజ్ఞ!" అంది కమల నవ్వుతూ.

ఆమెతో బాటు కలిసి నడిచింది రాధ.

★ ★ ★

"కట్నం ఇచ్చుకోలేం బాబూ!"

"కట్నం నాకెందుకండి. నాకు మీ అమ్మాయి కావాలి. ఆమెకు, మీకు ఇష్టమైతే నేను వివాహం చేసుకుంటాను. నాకు మీ అమ్మాయి అన్నివిధాల నచ్చింది. ఇదుగో నేను చేస్తున్న ఉద్యోగ హోదా. మీరు అవసరం అనుకుంటే ఆ నంబరుకు ఫోనుచేసి చెప్పండి. లేదా కమలగారితో చెప్పినా సరే!"

అతడు అందించిన నేమ్ కార్డును చూస్తూనే తృప్తిగా నిట్టూర్చిన రాధ తండ్రి కాబోయే అల్లుడిని తనివితీరా తిలకించాడు. అతడి మాటల్లో మన్నన, రూపంలో ఠీవి తప్ప కించిత్తు గర్వంగాని, దర్పం గాని కనిపించనే లేదు.

అంతలో అక్కడికి హఠాత్తుగా ప్రత్యక్షమయిన కమల— "బాబాయ్! రాధ ఒక ఇంటిది అవ్వడం నాకెంతో ఆనందంగా వుంది" అంది మహా ఆనందపడిపోతూ.

"అయ్యో! ఆమె అభిప్రాయం తెలుసుకోకుండానే మనం అన్నీ ఊహిస్తున్నామేమోనమ్మా! అసలే పెళ్ళంటే గిట్టనిది" అంది రాధ తల్లి.

"అవన్నీ నేను సేకరించాను పిన్ని! మీకా భయం ఏం అక్కర్లేదు" అంటూ అభయం ఇచ్చింది కమల.

"మరింక నేను వస్తానండి" అంటూనే మధ్యలో లేచి సెలవు తీసుకున్నాడు కాబోయే రాధ వరుడు.

క్షణంలో అందరి హృదయాల్లో ఆనందం వెల్లివిరిసింది.

రెండు రోజుల అనంతరం—

ఎప్పటిలా ఆఫీసుకు వచ్చిన రాధ టేబిల్‌పై శుభలేఖ కనిపించగా దాన్ని చేతిలోకి తీసుకుని తెరిచి చూసింది. అంతే!! షాక్ తగిలిన దానిలా నిముషంలో నిలువెల్లా మారిపోయింది. ఆమె ఆశ్చర్యానికి అంతులేకుండా వుంది. ఇది ఎలా— ఎలా జరిగింది? అసలు నిజమేనా!! అనుకున్న వెంటనే తన చేతిని తనే గట్టిగా గిల్లుకుని కెవ్వుమనబోయి తమాయించుకుంది.

ఇంతలో "హల్లో రాధా! కంగ్రాచ్యులేషన్స్" అని హాయిగా నవ్వేస్తూ రాధ కళ్ళల్లోకి కొంటెగా చూసింది కమల.

"ఏమిటిది?!"

"లేఖ! నీ శుభలేఖ! ఏం మోడల్ బాగా లేదా!"

"సో! ఇదంతా తమరిదయన్న మాట!"

"దయ కాదు. నీ అదృష్టం! అంతే! ఇంతకీ వరుడు నచ్చాడా!!"

ఆ మాటలకు ఎంత వద్దనుకున్నా రాధ బుగ్గలు ఎరుపెక్కాయి. వెంటనే నోరుతెరిచి ఏమీ అనలేకపోయింది. ఏదో ఊహించని హాయి ఆమె మనసునంతా ఆక్రమించినట్టయ్యింది. అప్రయత్నంగా ఆమె చూపులు బాస్ రూం వైపుకు తిరిగాయి. అక్కడ— ఆ గుమ్మంలో నిలబడి తదేకంగా రాధనే చూస్తున్న బాస్ క్రిష్ణ చూపులతో ఆమె చూపులు కలుసుకున్నాయి.

●